# దేవుని కుటుంబంలోని విశ్వాసులు ఒకరికొకరు పరిచర్య చేసుకొంటారు

## పరిశుద్ధాత్ముడిచ్చే ఆత్మవరాలు, విశ్వాసులందరు క్రొత్త నిబంధనలోని "ఒకరికొకరు ఆజ్ఞలు" పాటించేలా చేస్తాయి.



విశ్వాసులు మరియు వారి కాపరులు చిన్న చిన్న గుంపులుగా ఏర్పడి ఒకరినొకరు బలపర్చుకొని ప్రతి ఒక్కరు పరిచర్యలో పాల్గొనేలా చూడాలి.

విశ్వాసులు ఒకరికొకరు పరిచర్య చేయాలని గలతి 5:13 చెప్తుంది. "సహోదరులారా మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఆ స్వాతంత్ర్యమును శారీర క్రియలకు హేతువు చేసికొనక ప్రేమకలిగినవారై యొకని కొకడు దాసులైయుండుడి" ఇటువంటి "ఒకరికొకరు" వచనాలు బైబిల్‌లో ఎన్నో ఉన్నాయి.

క్రొత్త నిబంధననసరించి, క్రీస్తు శరీరం జీవించడానికి విశ్వాసులు చిన్న చిన్న గుంపులుగా కూడుకొని ఒకరి అభిప్రాయాలనొకరు తెలుసుకోవాలి. అందరూ అన్ని కార్యక్రమాలలో లేక అన్ని పరిచర్యలలో పాల్గొనాలి.

- విశ్వాసులందరు దేవుడు ఆజ్ఞాపించిన ఆత్మీయ నియమాలననుసరించి ఒకరు చెప్పేది ఒకరు వినాలి. మరియు ఒకరికొకరు సహాయపడాలి. ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి. ఒకరికొరకొకరు ప్రార్థించాలి. ఒకరితో ఒకరు తప్పులను ఒప్పుకోవాలి.
- పరిశుద్ధాత్ముడు విశ్వాసుల కిచ్చిన వరాల ద్వారా వారు ఇతరులు ఎదగడానికి సహాయపడేలా చేస్తాడు. మరియు వారికి పరిచర్య చేసేలా చేస్తాడు.
- సహవాసంలో చిన్నచిన్న గుంపులుగా కూడుకొనేటప్పుడు ప్రతి ఒక్కరు మాట్లాడేలా ప్రోత్సహించాలి. క్రొత్తగా వచ్చేవారు సిగ్గుపడుతూ మాట్లాడడానికి బిడియపడుతున్నట్లయితే వారిని బలవంతపెట్టకూడదు. వారు తమంతట తాము మాట్లాడడానికి సిద్ధమయ్యేంత వరకు ఎదురుచూస్తూ ప్రోత్సహించాలి.
- క్రొత్త నిబంధనలో నిర్ధిశించిన ఒకరికొకరు ఆజ్ఞలను విశ్వాసులు తమ సహవాసంలోనూ, సహవాసాల మధ్యకూడా అభ్యాసం చేయాలి. సహవాసం క్రీస్తు శరీరంగా జీవించే జీవితం ఒక సంఘానికే పరిమితం కాకూడదు. సహవాసాల మధ్యకూడా ఆ జీవితం కొనసాగాలి. ఎందుకంటే ఒక చిన్న సహవాసంలో అన్ని ఆత్మవరాలు ఉండకపోవచ్చు. దేవుడు తరచుగా ఒక చిన్న గుంపుకు కొన్ని ప్రత్యేక ఆత్మవరాలనిస్తాడు. ఉదాహరణకు మీ సహవాసం ఒకవేళ సువార్తసేవలో బలహీనంగా ఉంటే మీరొక సౌవార్తికరణ పద్ధతిని గూర్చి ఆలోచించకండి కాని మరొక సహవాసానికి చెందిన సువార్త సేవకుని సహాయం తీసుకొండి మీరు మీ సహవాసం కూడా మరొక సహవాసానికి అవసరమైన పరిచర్యలో తోడ్పడవచ్చు.
- చిన్నచిన్న గుంపులుగా కూడుకొన్నప్పుడు విశ్వాసులు ఒకరితో ఒకరు మనసువిప్పి మాట్లాడుకోగలుగుతారు గనుక ఇళ్ళలో చిన్నచిన్న సహవాసాలనేర్పరచుకోవాలి. విశ్వాసులందరికీ అనూకూలంగా ఉన్నచోట కూడుకోవాలి. ఆరాధన సమావేశాలలో ఇద్దరు లేదా ముగ్గురు కూడి ఒకరితోఒకరు మాట్లాడుకొని ప్రణాళికలు తయారుచేసుకోవడానికి ప్రార్థించడానికి సమయమివ్వాలి.

విశ్వాసుల మధ్య మరియు సహవాసాల మధ్య ఇటువంటి సంబంధ బాంధ్యవ్యాలు విలసిల్లడంవల్ల విశ్వాసుల పరిచర్యలు బలపర్చబడినంతగా మరే విధానంలోనూ బలపర్చబడవు.

## నాయకుల బాధ్యతలు

- ప్రతి ఒక్కరిని పురికొల్పండి. మీ సహవాసంలోని సభ్యులందరు ఒకరినొకరు బలపర్చుకోవడానికి తమ ఆత్మ వరాలను ఉపయోగించుకొనేలా చూడడం మీ బాధ్యత (ఎపెసి 4:11–16).
- అయితే అన్నింట్లో సమతుల్యత పాటిచే ఉద్దేశం కలిగి ఉండండి. ఏదో ఒక ఆత్మవరంతో కూడిన పరిచర్యకే ప్రాధాన్యత నివ్వడం చేయకూడదు. (1 కొరింథీ. 12:14–30) ఒక సంఘం అది ఎంతో చక్కగా చేయగల పరిచర్యను మరీ ఎక్కువగా చేయడమే, దాని బలహీనత అవుతుంది.
- పరస్పరం చక్కటి సంబంధబాంధవ్యాలు కలిగి ఉండండి. సంఘానికి అవసరమైన అన్ని ఆత్మవరాలు ఒక చిన్న సహవాసానికి ఉండవు. క్రొత్త నిబంధననుసరించి క్రీస్తు శరీరం సజీవంగా ఉండడానికి సహవాసాల మధ్య సత్సంబంధాలు అవసరం. ఉదాహరణకు మాసిదోనియలోని పేద క్రైస్తవులకు “ఇచ్చేవరం” ఉంది ఇతర ప్రదేశాలలో దేవుని పనిని బలపర్చడానికి వారు దానిని ఉపయోగించారు. (2 కొరింథీ 8:1–5 ను, ఒకరికొకరు ఆజ్ఞలు అపొ.కా. 18:1–5తో పోల్చండి).

## క్రొత్త నిబంధనలోని ఒకరి–కొకరు నియమాలు

**1. ప్రేమ :**

- ఒకరినొకరు ప్రేమించండి : యోహాను 13:34–35; 5:12,17; రోమా. 12:10; 1 థెస్స. 4:9; 1 యోహాను 3:11,14,23; 4:7,11,12; 2 యోహాను 1:5; 1 పేతురు 1:22.
- ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి ఒకరినొకరు ప్రేమించాలి. రోమా13:8.
- ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమను వృద్ధి చేసుకోవాలి. 2 థెస్స. 1:3
- ఒకరియెడల ఒకరు ప్రేమలో అభివృద్ధి చెంది వర్ధిల్లాలి. 1 థెస్స. 3:12
- అనేక పాపములను కప్పేవిధంగా ఒకరినొకరు గాఢంగా ప్రేమించాలి. 1 పేతురు 4:8

**2. సహవాసము మరియు సమాధానము :**

- ఒకరితో ఒకరు సహవాసం కలిగి ఉండాలి. 1 యోహాను 1:7
- ఒకరినొకరు క్షమించాలి: ఎఫెసి. 3:13;4:32; కొలస్సి. 3:13
- పవిత్రమైన ముద్దుతో ఒకరినొకరు అభినందించుకోవాలి (కొన్ని సంస్కృతులలో కౌగలించుకొంటారు) : రోమా16:16; 1 కొరింథి. 16:20; 2 కొరింథి. 13:12; 1 పేతురు 5:14
- రొట్టెవిరిచి ప్రభు సంస్కారాన్ని ఆచరించడానికి ఒకరికొరకొకరు వేచి చూడాలి : 1 కొరింథి. 11:33
- ఒకరి శ్రమలనొకరు భరించాలి : 1 కొరింథి. 12:26

**3. పరిచారము :**

- తమకున్న కృపావరములతో ఒకరికొకరు పరిచారం చేయాలి : 1 పేతురు 4:10
- ఒకరికొకరు ప్రేమతో పరిచారం చేయాలి : గలతీ. 5:13
- ఒకరిపట్ల ఒకరు దయకలిగి ఉండాలి : 1 థెస్స. 5:15
- ఒకరినొకరు పరామర్శించాలి : 1 కొరింథి. 12:25
- ఒకరి భారాలను ఒకరు భరించాలి : గలతి. 6:2
- వినయ మనస్సుకు గుర్తుగా ఒకరి పాదాలనొకరు కడగాలి. యోహాను 13:14

- ఒకరితో ఒకరు కలసి పనిచేయాలి 1 కొరింథి. 3:9; 2 కొరింథి. 6:1

**4. బోధించుట :**

- ఒకరికొకరు బోధించాలి : కొలస్సి. 3:16
- ఒకరికొకరు ఉపదేశించాలి : రోమా. 5:14

**5. ప్రోత్సహించుట :**

- ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి : కొలస్సి. 3:16; హెబ్రీ. 10:25
- ఒకరికొకరు బుద్ధిచెప్పుకోవాలి లేదా హెచ్చరించుకోవాలి : హెబ్రీ. 3:13
- ఒకరితో ఒకరు సత్యం మాట్లాడాలి : ఎఫెసి. 4:25
- ఒకరికొరకొకరం ప్రాణం పెట్టడానికి సిద్ధంగా ఉండాలి : 1 యోహాను 3:16
- ప్రేమ చూపడానికి మరియు మంచి పనులు చేయడానికి ఒకరినొకరు పురికొల్పుకోవాలి. హెబ్రీ. 10:24

**6. ప్రార్థించుట, ఒప్పుకొనుట, బలపర్చుట :**

- ఒకరికొకకొకరు ప్రార్థించండి : యాకోబు 5:16
- మన పాపాలను ఒకరితో ఒకరం ఒప్పుకోవాలి. యాకోబు 5:16
- ఒకరినొకరు బలపర్చుకోవాలి. 1 థెస్స. 4:18; 5:1,11
- కీర్తనలతోనూ, ఉపదేశముతోనూ, భాషలు మాట్లాడడంతోనూ దానికి అర్థంచెప్పడంతోనూ ఒకరినొకరు బలపర్చుకోవాలి. 1 కొరింథి. 14:26
- కలిసి దేవున్ని మహిమపర్చాలి. రోమా. 15:6

**7. వినయమనస్సుతో ఐక్యతను పెంపొందించాలి :**

- ఒకరినొకరు గౌరవించుకోవాలి. రోమా 12:10
- ఒకరితోఒకరు ఏకమనస్కులై యుండాలి. 2 కొరింథి. 13:11; రోమా. 12:16; 15:5
- ఒకరినొకరు విమర్శించుకోవద్దు. రోమా. 14:13
- ఒకరినిగూర్చి ఒకరు చెడుగా మాట్లాడవద్దు. యాకోబు 14:11; 5:9
- ఒకరికొకరు లోబడాలి. ఎఫెసి. 5:21
- ఒకరిపట్ల ఒకరు "దీనమనస్సు" లేదా "నమ్రత" అనే వస్త్రాన్ని ధరించుకోవాలి. 1 పేతురు 5:5

**8. అనురక్తితో జీవించుట :**

- ఒకరి పట్ల ఒకరు సహనం కలిగిఉండాలి. ఎఫెసి. 4:2
- ఒకరితో ఒకరు శాంతి సమాధానాలతో జీవించాలి. మత్తయి 9:50
- ఒకరికొకరు ఆతిథ్యమివ్వాలి: రోమా 15:7; 1 పేతురు 4:9

**ప్రతి ఒక్కరు తమ వరాలతో ఒకరికొకరు పరిచర్య చేసుకొనేలా సహాయపడండి**

ఇక్కడ పేర్కొనబడిన ప్రతి ఆత్మవరానికి ఉదాహరణగా దేవుని వాక్యంలో ఒక వ్యక్తి మనకు కనిపిస్తాడు.

## రోమా 12:6-8లోని ఆత్మ వరాలను అభ్యాసం చేయండి :

క్రింద ఇవ్వబడిన జాబితాలో నుండి ఏ వరాలను మీ సహవాసంలో అభివృద్ధి పర్చుకోవాలో యోచించి √ గుర్తు పెట్టండి. దాని కొరకు అవసరమైతే మరొక సహవాసంయొక్క సహాయం తీసుకోవల్సిరావచ్చు. అలాగే ఏ విషయాలలో వారికి సహాయం అవసరముందో మీ సహవాసం ఏ విషయాలలో బలంగాఉందో ఆ విషయాలలో వారికి మీరు సహాయమందించవచ్చు.

[ ] పరిచర్య పరిచారకులు. అ॥కా॥ 6:1-7.

[ ] ప్రవచనం, బలాన్ని, ఆదరణను, ప్రోత్సహాన్ని అందించగల దేవుని సందేశాలు. 1 కొరింథీ 14:3.

[ ] ఇచ్చుట, అబీగయీలు. 1 సమూయేలు 25; మార్గదర్శక సూత్రాలు; 2 కొరింథీయులు 9.

[ ] బోధించుట. ఎజ్రా; నెహెమ్యా 8; ఉద్దేశం; ఎఫెసి 4:11-16.

[ ] ప్రోత్సహించుట, హెచ్చరించుట, ఎఫెసిలోని పెద్దలను పౌలు హెచ్చరించాడు, ప్రోత్సహించాడు. అ॥కా॥ 20:17-38.

[ ] నాయకత్వం; ఇతరులు పరిచర్యచేసేలా ప్రోత్సహించే నమ్రతతోకూడిన నాయకునిగా ఉండాలి; మోషే, నిర్గమ18:13-26.

[ ] దయచూపించుట; సౌలుతో దావీదు, 1 సమూయేలు 24.

## 1 కొరింథీ 12:7-11 మరియు 27-30లోని వరాలను కూడా అభ్యాసం చేయండి

[ ] జ్ఞానంతో కూడిన సలహాలనివ్వండి, సొలొమోను 1 రాజులు 3:5-28.

[ ] సత్యంపై ఆధారపడి నిర్ణయాలు చేయాలి, బెరయావారు దేవుని వాక్యం పరిశోధించారు. అ॥కా॥ 17:10-12.

[ ] సహాయపడడం; అకుల మరియు ప్రిస్కిల్ల. అ॥కా॥ 18:1-5, 24-28.

[ ] అపొస్తలులుగా వెళ్ళడం (పంపబడినవారు) రోమా 5:20-21; పౌలు, అ॥కా॥ 13, 14 అధ్యాయాలు.

[ ] వివేచన, నాతాను, 2 సమూయేలు 11, 12 అధ్యాయాలు.

[ ] స్వస్థత; పేతురు మరియు యోహానులు కుంటివాన్ని స్వస్థపర్చారు. అ॥కా॥ 3-4 అధ్యాయాలు.

[ ] పరిపాలన; నెహెమ్యా; నెహెమ్యా 2-3 అధ్యాయాలు.

[ ] అద్భుతాలు చేయడం; ఏలీయా; 1 రాజులు 18:16-46; ఎలీషా; 2 రాజులు 2-5 అధ్యాయాలు.

[ ] భాషలలో మాట్లాడడం; కొర్నేలీ ఇంటివారికి; అ.కా. 10:44-48; ఈ వరాన్ని దీనితర్వాత వరంతోకలిపి ఉపయోగించండి.

[ ] భాషలకు అర్థం చెప్పడం; 1 కొరింథీ 14వ అధ్యాయంలోని జాగ్రత్తలను పాటించండి.

[ ] విశ్వాసాన్ని ఉపయోగించడం (ఇది అందరికీ అవసరం కాని కొందరు ఇతరులలో దీనిని రేకెత్తిస్తారు); కుష్ఠువాడు మరియు శతాధిపతి, మత్తయి 8:1-13; పాత నిబంధనకు చెందిన విశ్వాసులు, హెబ్రీ 11.

## ఎఫెసి 4:11లో పేర్కొనబడిన ఇతర వరాలను కూడ అభ్యాసం చేయండి

[ ] సువార్తను ప్రకటించాలి (సువార్తీకుడు) ఫిలిప్పు, అ॥కా॥ 8:26-40.

[ ] కాపరి, ఎఫెసీలోని పెద్దలు, అ॥కా॥ 20:28-34; 1 పేతురు 5:1-4.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net